

ఈ ఫొటోకు 'నీ నేను' అన్న కాప్షన్‌తో గతంలో ఓ ప్రకటన ఇచ్చాం. ఇదిగో ఆ సస్పెన్స్‌కు సమాధానమే ఈ కథ

# ఈజన్మ

సుంకర



SPECIAL STORY

# కిదిబాబ

## శ్రీనివాసరావు

21 శనివారం నవంబరు

ఎందుకు ఈ వెధవలిలా తినేసేలా చూస్తారు.శరీరమంతా గొంగళి పురుగు ఉపాకినట్లు బాధపడతామని తెలీదా? జీవితంలో ఏ ఆడపిల్ల చిరునవ్వయినా దోచుకోగలరా వీళ్ళు?




OF THE WEEK!

అతని హృదయం పగిలిందట. నేనే కారణమట నేను
అతడిని ఆకర్షించిన విషయం ఎంతసున్నితంగా చెప్పాడు?
యాంత్రిక జీవనానికి అలవాటుపడ్డ నాకు కొద్దిగా
సంతోషాన్ని పంచగలిగింది ఈ ఉత్తరం దాచుకున్నాను.



ఈ మగాళ్ళముందు తల ఎత్తుకుని తిరగలేక పోతున్నాం ఎందుకు? ఆడ పుట్టుక పుట్టిన పాపానికా? లేక స్త్రీ కాళ్ళవద్ద దొర్లాడి పెరిగిన వీళ్ళు స్త్రీకి ఇచ్చే గౌరవాన్ని చూడలేకా?

ఏమిటి ఈ కుర్రాళ్ళు ఇలా పాడయిపోతున్నారు. అమ్మాయిల వెంట పడి తిరిగి విలువైన సమయాన్ని వృధా చేసుకోవటం, లేనిపోని గొప్పలు చెప్పుకోవటం, చేసిన పోకిరీ పనులన్నిటినీ సమర్థించుకోవటం, బురదలోంచి వచ్చిన పంది బురదనే పన్నీరుగా మీద చల్లుకోవటంలాగా...

గంభీరంగా మా ఉనికిని గమనించకుండా మితంగా మాట్లాడే అబ్బాయిలనే అమ్మాయిలు ఇష్ట పడతారని ఎప్పుడు నేర్చుకుంటారు ఈ అబ్బాయిలు... నా సోదరులు.

## 26 సోమవారం నవంబరు

ఎందుకు ఎప్పుడూ ప్రపంచ భారాన్ని మోస్తున్నట్లు అలా నిర్లిప్తంగా ఉంటావు చలాకీగా ఉండాల్సిన ఈ వయసులో'' కొలీగ్ మాధవి అడిగింది. ఇలా అడగటం ఎన్నో సారో?

పదమూడు సంవత్సరాలుగా అలవాటు అయిన నిర్లిప్తత అని చెప్పనా?

అమ్మా! నేను ఒంటరిగా ఈ నరవానరాల మధ్య అనుభవించిన బాధలన్నీ చెప్పనా? ఏ దిగులు లేకుండా స్వేచ్ఛగా నిద్రించిన గుర్తులేదని చెప్పనా?

ఏమని చెప్పను? ఓ వెర్రి నవ్వు నవ్వటం తప్ప!

## 28 బుధవారం నవంబరు

ఇరవై మూడేళ్ళ నా అందాన్ని నాకు గుర్తు తెచ్చిన రోజు. మొదటగా కొంచెం కోపం వచ్చినా నన్ను ఆనందింప చేసిన విషయం.

ఎవరో అబ్బాయి లెటరు రాశాడు.

ఖరీదైన తెల్లటి కాగితం.

మధ్యగా స్కెచ్ పెన్నుతో చిత్రీకరించిన ఆకర్షణీయమైన బొమ్మ. ఓ అపురూపసుందరిముందు మోకరిల్లి నమస్కరిస్తూ ఓ సామాన్యుడుకూర్చుని ఉన్నాడు. ఆమె కుడిచేయి అతడిని దీవిస్తున్నట్లుగా అతని తల మీద ఉంది. మళ్ళీ మళ్ళీ చూడాలనిపించే ముగ్ధ మనోహరంగా ఉంది..

ఏ సంబోధనా లేకుండా కిందుగా ఒకే ఒక వాక్యం ఇంగ్లీషులో ఉంది.

***I WAS BLESSED IN THE HEAVEN TO FIND AN ANGEL LIKE YOU***
***—A BOY LIKE I***

నాలాంటి అందగత్తెని చూడటానికి అతను స్వర్గంలో దీవింప బడ్డాడట.

ఒక్క వాక్యమయినా అందమైన పొగడ్త.

నీ జడ త్రాచుపాము, పెదాలు దొండ పండ్లు, ముఖం చంద్ర బింబం, కళ్ళు అయస్కాంతాలు లాంటి ఉపమానాలు ఎన్ని ఈ వాక్యం ఇచ్చినంత అనుభూతిని ఇవ్వగలవు. ఉత్తరం దాచుకున్నాను. నా అందానికి వచ్చిన మొదటి సర్టిఫికేటు కదా!

చించే అవసరం రాదు. అర్థం చేసుకోలేని భర్త వస్తే తప్ప.

దాచుకునే ముందు మరోసారి చదివాను ఆ ఏకైక వాక్యాన్ని.

## 1 శనివారం డిశంబరు

నాన్న గుర్తొచ్చాడు.

నాన్న ఛాతీమీద కూర్చుని తలకి అటూ ఇటూ కాళ్ళు వేసి గుబురుగా ఉన్న ఆయన మీసాల్తో ఆడుకోవటం చూచాయగా గుర్తొస్తుంది.

నేనంటే ఎంత ఇష్టం నాన్నకి. ఏకైక కూతుర్ని అని కాబోలు.

మిలిటరీ నుంచి వస్తూ వస్తూ ప్రతిసారి నాకు బొమ్మలు, కొత్తకొత్త గౌనులూ తెచ్చేవాడు. నాన్న రావడంతోనే అమ్మ ఎంత హడావిడి పడేది?

ఇద్దరూ కల్సి నన్ను ఆడిస్తూ ఉంటే నేనెంత సంతోషపడేదాన్ని. అలాంటి సంతోషం నా చరమ స్థితిలోనయినా పొందగలనా నేను.

నాన్న తన ముఖాన్ని నా పొట్టకి ఆనించి కదిల్చినప్పుడు మీసాలువత్తుకుని ఎంత చక్కిలిగింత పుట్టేది. నేనెంతగా నవ్వేదాన్ని.

## 5 బుధవారం డిశంబరు

నాకు రెండోసర్టిఫికెట్టు. అదీ యూనివర్సిటీ (అబ్బాయి)నుంచి.

అదే కాగితం. అదే పద్ధతి.

పగిలిన హృదయపు బొమ్మ గీచి ఉంది. మధ్యగా ఓ పుష్పం గుచ్చి ఉన్న బాణం ఉంది. చూసిన వెంటనే ఆ బాణం గ్రుచ్చుకొని ఆ హృదయం పగిలిందా? అనిపించేలా ఉంది. కుర్రాడెవరో గాని మంచి ఆర్టుంది. చక్కగా గీశాడు!

క్రింద ఒకే వాక్యం

***MY HEART BROKE AND YOU CAUSED IT"***
***—A BOY LIKE I***

అతని హృదయం పగిలిందట. నేనే కారణమట.

నేను అతడిని ఆకర్షించిన విషయం ఎంత సున్నితంగా చెప్పాడు?

యాంత్రిక జీవనానికి అలవాటు పడ్డ నాకు కొద్దిగా సంతోషాన్ని పంచగలిగింది ఈ ఉత్తరం. దాచుకున్నాను.

ఎవరయి ఉంటారు? నాకు తెల్సిన వారు ఎవరూ లేరే?

ఆఫీసులో ఉన్న ఒక్క బ్రహ్మాచారికీ వ్రాతే

### అతనిమించిన ఘనుడు



తను ఒక్క కన్నుతోనే సినిమా చూస్తాడు గనుక రెండు కళ్లతో సినిమా చూసే వాళ్ళకన్నాతన దగ్గర తక్కువ డబ్బులు తీసుకోవాలని వాదించాడు ఓ ఒంటికన్ను ప్రేక్షకుడు ఓ సినిమా హాలు బుకింగ్ క్లర్క్‌తో.
రెండవ కన్ను కూడా లేని పక్షంలో సినిమా ఫ్రీగా చూపించగలనన్నాడు బుకింగ్ క్లర్క్ ఆ ఒంటి కన్ను ప్రేక్షకునితో.

కరకవల బలరాంప్రసాద్,
శ్రీకాకుళం.

కుదర్దు. ఇక బొమ్మలు గీయటం కూడానా? అదీ ఇంత చక్కగా?

కుర్రాడెవరోగాని ఒకసారి చూడాలనిపిస్తోంది.

## 7 శుక్రవారం డిశంబరు

అమ్మకి సాయంత్రం ఫిట్స్‌వచ్చాయి. అలా నిశ్చలంగా, నిస్ప్రాణంగా వున్న అమ్మని చూడాలంటేనే నాకు భయం.

రైలు ప్రమాదంలో చనిపోయిన నాన్నశవాన్ని ముందుగా తెలియపరచకుండా హఠాత్తుగా తీసుకొచ్చారు. ఆ ఘోరమైన నిజాన్ని అంత తక్కువసమయంలో జీర్ణించుకోలేక అమ్మ అలానే కిందికి కూలి పోవటం నాకింకా గుర్తే.


అప్పుడే అనుకుంటాను ఈ ఫిట్సు ప్రారంభం.

పది సంవత్సరాలపాటు రాత్రింబవళ్ళు మిషిను కుడ్తూ, శరీరకష్టం చేస్తూ, నన్ను అపురూపంగా పెంచి చదువు చెప్పించిన అమ్మ ఆరోగ్యం ఎంతగా దిగజారింది?

అప్పుడూ ఇలానే ఫిట్సువచ్చి అమ్మ మాట్లాడక పోతే ఏమయిందో తెలీక ఒంటరిగా భయమేసి 'అమ్మా... మాట్లాడమ్మా... అమ్మా నేను బాగా చదువుకుంటానమ్మా... మాట్లాడమ్మా! ఎప్పుడూ నువ్వు చెప్పిన మాట వింటానమ్మా.. మాట్లాడమ్మా'' అంటూ అమ్మ గడ్డం పట్టుకుని ఊపుతూ నేనెంతగా ఏడ్చేదాన్ని.

నేను అమ్మకి చేయూత నివ్వగలిగాక మూడోసారి ఇలా జరగటం. కాని ఈ రోజు అరగంటకి పైగా నిశ్చలంగా భీతిగొల్పే విధంగా....

భగవంతుడా! మేం మరుసటి రోజు నాలుగు వేళ్ళు నోట్లోకి వెళ్ళటానికి ముందు రోజే దిగులు పడే రోజుల్లో నిన్ను నమ్మలేదు. నిన్ను తిట్టాను కూడా. నాకే ఉపాధి కలిగాక ఆకలి సమస్యని జయించాక ఎగ్నాస్టిక్‌గా వ్యవహరించాను. నీ ఉనికితో అవసరం లేదనుకున్నాను.



ప్రేమలేఖ రాయగలిగిన కుర్రాళ్ళు తమ ఉనికిని తెల్పుకోను భయపడతారెందుకో?
వివాహం చేసుకోమని వెంటపడతామని కాబోలు



నీ ఉనికి మీద నాకిప్పుడు అపారమయిన నమ్మకం ఉంది. నా తల్లి ఆరోగ్యాన్ని కాపాడు. ఈ ప్రపంచంలో నాకు స్నేహితురాలు, తల్లి, తండ్రి గురువు,దైవం సర్వం ఆమే!

## 8 శనివారం డిశంబరు

అమ్మని హాస్పటల్‌కి తీసుకు వెళ్ళాను రానని గొడవ చేసినప్పటికీ...

డాక్టరు నరాలు బాగా నీరసించి పోయాయి. గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది.ఉద్రేక పడనివ్వద్దు. మానసికంగా బాధ పడుతున్నట్లుంది. ఉల్లాసంగా ఉంచండి' అని చెప్పాడు.

హు... ఇరవై మూడేళ్ళ కూతురికి పెళ్ళికాలేదని, ముఖ్యంగా అసలు కాదేమోనని కృంగిపోతున్న ఆమెని ఉల్లాసంగా ఉంచడమెలా?

నాకు ఉద్యోగం వచ్చిన ఈ మూడు సంవత్సరాల్లో ఎన్ని సంబంధాలు వెదికింది..

నలభైఇస్తావా? ఏభై ఇస్తావా? అని అడిగే వాళ్ళూ, అమ్మాయి అందంగా ఉంది కనుక పది వేలు తగ్గించుకోమని రిబేటు ఇవ్వగలిగిన మహానుభావులే తప్ప భర్త ఎంత వెధవయినా జీవితాంతం కల్సి అతని సంతోషాన్ని, విషాదాన్ని పంచుకుంటూ అతని ప్రేమ కోసం తపించే అర్ధాంగిని ఎన్నుకోవటం చాతనయిన వారేనా?

## 12 బుధవారం డిశంబరు

ఆ కుర్రాడు మరో లెటరు రాశాడు.సరిగ్గా ప్రతి బుధవారం.

హృదయపు ఆకారంలో ఉన్న ప్రదేశంపై ఓ అందమైన కోటబొమ్మ ఉంది. కోట ద్వారానికి టూ లెట్ బోర్డు ఉంది.

*I BUILT CASTLE IN MY HEART AND THERE IS ONLY ROOM FOR YOU*
*—A BOY LIKE I*

అతని హృదయంలో కోట నిర్మించాడట. అందులో నా ఒక్కదానికే స్థానం ఉందట. నామనసు కల్లోల పరచటానికి, ఎన్నో ఆశలు రేకెత్తించటానికి ఈ వాక్యం చాలు. నవ్వుకున్నాను భావాన్ని ఇంత సున్నితంగా రాసినందుకు.

ప్రేమలేఖ రాయగలిగిన కుర్రాళ్ళు తమ ఉనికిని తెల్పుకోను భయపడతారెందుకో? వివాహం చేసుకోమని వెంటపడతామని కాబోలు.

చాలా చాలా ఆలోచనలు వచ్చాయి రాత్రంతా

## 14 శుక్రవారం డిశంబరు

ప్రపంచంలోకల్లా విలువయినదీ ముఖ్యమయినదీ డబ్బేనట మాధవి అంది.

ఆవేశంలో చేసిన తప్పుకు శిక్షగా పుట్టిన బిడ్డని తల్లి వదల్లేదెందుకని? కేవలం జన్మనిచ్చినకారణాన తన శరీరాన్ని అమ్ముకునైనా బిడ్డని పోషిస్తుందే? పసుపుతాడు కట్టగానే అతడిని కొంగుచాటున దాచి కాపాడుకొంటుందే స్త్రీ?

ఈ ప్రపంచంలో విలువయినది డబ్బు కాదు సెంటిమెంటు!

## 16 ఆదివారం డిశంబరు

అతనెవరో అందమైన భార్య దొరికితే పది వేలకే చేసుకుంటాను అన్నాడట. తీరాఅతనికంటే నేను ఎక్కువ చదివానని తెల్సి వద్దు బాబోయ్ అని చేతులెత్తేశాడట! అమ్మ చెప్పింది.

పాపం మేల్‌కాంప్లెక్సు అడ్డొచ్చింది కాబోలు.

ఆ మధ్య మరో జీవి 'కట్నం వద్దు ఏంవద్దు' అని ముహూర్తాలవరకూ వస్తే అమ్మ ఎగిరి గంతే

భర్తని త్రికరణ శుద్ధిగా విశ్వశించాల్సిన భారతనారి వివాహానికి ముందునుంచే అనుమానించి జాగ్రత్త పడు 'తోందంటే ఇంతకన్నా అవమానం ఏం వుంటుంది ఈ మగాళ్లకి.



## 9 WELCOME

*COMPANION SHIP IS A BEAUTIFUL THING THAT FILLS THE MOST IMPORTANT NEED OF THE HUMAN HEART.*

*—A BOY LIKE I*

(సహచర్యం అనేది మానవ హృదయపు ముఖ్యమయిన అవసరాన్ని తీర్చే అందమైన విషయం)

కాదని నేనన్నానా?

అసలు అతని ఉద్దేశ్యం అర్థం కావటం లేదు.

అతని జీవితంలోకి నన్ను ఆహ్వానిస్తాడా?

మరి ఈ దాగుడు మూతలెందుకు.

ఓ అబ్బాయి! నీ పేరన్నా వ్రాయి.

సింది. నేను ఎంత సంతోష పడ్డాను. మన మధ్య ఇంకా కొంత మంది హీరోలు ఉన్నారని ఎంతగా అభిప్రాయ పడ్డాను. నా ఉద్యోగం ప్రయివేటుదని ఏ క్షణాన్నయినా ఊడొచ్చని తెలుసుకుని మాయ మయ్యాడు.

ఈ దేశంలో ఎంతమంది అమ్మాయిలు వివాహ పవిత్ర బంధాన్ని అనుభవించాలని అబ్బాయి లని కొనుక్కొంటున్నారు? ఈ సమాజంలో రక్షణకోసం తప్ప .

అండ్ హామొనీ ఆర్ బీయింగ్ క్రష్డ్ అండర్ ది ఫీటాఫ్ దిస్ బార్బేరియన్ డౌరీ లైక్ మీ..

## 19 బుధవారం డిశంబరు

బుధవారం

ఓ సెలయేటి పక్కన నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతంలో అందమైన పూలమొక్కల మధ్య ఓ చిన్న పర్ణశాల.

*I BUILT A HOUSE AND YOU CAN ONLY MAKE IT HOME*
*—A BOY LIKE I*

అతన్ని సంతోష పరచగలిగే దాన్ని నేనొక్కతినే నట.

అయితే ఏంటట. నన్ను వివాహం చేసుకుంటాడా?

నా బీదరికం, టెంపరరీ ఉద్యోగం తెలిస్తే పారిపోతాడా అబ్బాయి.

## 22 శనివారం డిశంబరు

నేనూ అందరిలా రక్తమాంసాలతో పుట్టాను గా. వివాహం చేసుకోవాలని నాకూ ఉంది. ఈ మాట నేను ఇంతకు మునుపు ఎన్నిసార్లు రాసుకున్నానో? ఎవరైనా కుర్రాడు వచ్చి 'సులోచనా నిన్ను వివాహం చేసుకుంటాను'' అని అంటే... రెండే రెండు పదాలు. అతన్ని హత్తుకుపోతానేమో. ప్రస్తుతం అలా అలా అనిపిస్తుంది.

ఒకవేళ అలా అయినా (అవదు... అందమైన కల అని తెల్సు) ఉద్యోగం మానను. రేపో మాపో మోజు తీరిపోయాక మరో అమ్మాయిని చేసుకొని 'ఫో' అని నన్ను తరిమితే నాగతేం కాను ఈ రోజు పేపర్లో చదివినట్లు. ఊహు ఉద్యోగం వదులుకోను, భర్తని త్రికరణ శుద్ధిగా విశ్వశించాల్సిన భారతనారి వివాహానికి ముందునుంచే అనుమానించి జాగ్రత్త పడుతోందంటే ఇంతకన్నా అవమానం ఏం ఉంటుంది ఈ మగాళ్లకి.

## 25 మంగళవారం డిశంబరు

నిద్రపోయేముందు నాకు బుధవారపు ఉత్తరాలు వ్రాసే కుర్రాడు జ్ఞాపకం వచ్చాడు. ఆలోచనలన్నీ అతన్ని ఊహించటమే.

ఈ అమ్మాయిలంతా ఎందుకు ఈ ప్రేమ లేఖలకి భయపడ్తారు. ఇంతటి మధుర అనుభూతిని వద్దనుకుంటారు. బహుశా బాహ్య నటన కాబోలు లేక అబ్బాయిలు అసహ్యంగా రాస్తారేమో!

ఎవరితను? ఎలా ఉంటాడు? ఏం చేస్తుంటాడు.

కొద్ది రోజుల్లో నా మనసంతా ఆక్రమించాడు.

అవును ఇంతకీ రేపు బుధవారం కదా?

## 26 బుధవారం డిశంబరు

పెళ్లి దుస్తుల్లో ఉన్న అమ్మాయి, అబ్బాయి ఒకే దండలో దగ్గరగా ఒదిగి ప్రపంచంలోని మధురానుభూతిని తామిద్దరే అనుభవిస్తున్నట్లుగా నిలబడ్డారు.

## 28 శుక్రవారం డిశంబరు

రోజంతా కొట్టుకుంటూ, తిట్టుకుంటూ గడిపినా కుటుంబ సభ్యుల మధ్య ఎంత సున్నితమైన బలమైన బంధం ఉంటుంది! ఒకరిమీద మరొకరికి ఎంత ఆప్యాయతలు. అనుభవించేవారికి ఇవన్నీ అర్థం కాకపోవచ్చు. కోల్పోయినవారికి తెలుస్తుంది వాటి విలువ. నా పరిస్థితి మెరుగు. కడుపులోదాచుకునే అమ్మ ఉంది నాకు. చాలు.

## 30 ఆదివారం డిసెంబరు


అమ్మకి మళ్లీ అనారోగ్యం. డాక్టరు దగ్గరికి రానంది.

''క్షణంక్షణం శాంతికిరణం కోసం వెదుకుతూ అలిసిపోయాను. ఇంకాఎంత దూరమనిప్రయాణం చెయ్యను. త్వరగా మరణం వచ్చినా అదృష్టవంతురాలినే'' అంది. అమ్మ ఎంతబాధనిఅనుభవిస్తోంది. ఆడపిల్లని కనటమేగా ఆమె చేసిన తప్పు.

అమ్మని ఎలాగయినా కాపాడుకోవాలి.

అమ్మకి ఏమైనా అయితే! ఊహు ఈ ఆలోచనే

### వస్తాదు వస్తాదీయం



నువు శివేంద్ర అనే వ్యక్తిని రెండు చేతుల్తో గొంతు పిసికి చంపావా లేదా?''

''దాని సిగదరగ ఆడ్ని చంపడానికి నాలాటోడికి రెండుచేతులూ' ఉపయోగించాలేటండి! ఒక్క చేత్తో నే పిసికా''

భయంకరం. ఈ వికృతపు లక్షణాలున్న సమాజంలో నే ఒంటరిగా జీవించలేను. భగవంతుడా అమ్మతోనే వచ్చేస్తాను నేను కూడా.

## 2 బుధవారం జనవరి

ఆ కుర్రాడు గ్రీటింగ్ పంపాడు. పేరు వ్రాశాడు. కొమ్మమీద ఒకదాని ప్రక్కన మరొకటి ఒదిగి ఉన్న చక్కని పావురాల జంటి త్రీడి గ్రీటింగు.

*I WELCOME YOU SOON*
—(*A BOY LIKE I*) ప్రభాకర్
ఎప్పుడు? ఎక్కడికి??

## 6 ఆదివారం జనవరి

ప్రభాకర్ ఉత్తరం నన్నెంత సంతోష పెడతోంది.

నాలాంటి బీద అమ్మాయిని చేసుకొనే ధైర్యం ఉన్న అబ్బాయిలూ ఉన్నారా!

ప్రభాకర్! నువ్వు కనబడేవరకూ ఈ ఉద్వేగాన్ని భరించగలనా?

ఎంత సున్నితంగా కన్విన్స్ చేసుకున్నావు నన్ను.

ఎలా ఉంటావు? ఆరోగ్యమయిన వ్యక్తిత్వమేనా?


త్వరలో కనబడు. కొద్దిపాటి ధైర్యం చెయ్యలేవా?

## 9 బుధవారం జనవరి

ప్రభాకర్ ఉత్తరం రాయలేదు ఎందుకని!

ఏ అనారోగ్యమయినా ఆపిందా! ఛ ఛ అలా అయి ఉండదు.

పోస్టు మిస్సయి ఉంటుంది. ఎదురు చూస్తాను.




ముఖ్యంగా మీ సింప్లిసిటీ గురించి, రెప్పవాల్చకుండా చూడాలనిపించే మీ అందం గురించి తెల్సు. నాకోసమే మీరు పుట్టారనుకుంటున్నాను. ఆదివారం సాయంత్రం గాంధీ పార్కుకు రండి.



## 22 మంగళవారం జనవరి

ఈ రెండు వారాలు ఎంత అశాంతి.

ఎవరీ వెధవ. నిర్మలంగా ఉన్న మనసుని కల్లోల పరిచాడు. క్రమంగా శాడిస్టిక్ లక్షణాలు ఆవరించుకుంటున్న అబ్బాయిలలో ఏ అబ్బాయైనా కాదు గదా? ఛీ—ఛీ

ఈ ఉత్తరాలు రాకున్నా బావుండేది.

ఆహ్వానిస్తాడట! ఆహ్వానిస్తాడు ! ఎక్కడికి నరకానికా?

## 23 బుధవారం జనవరి

ఈరోజెంత సుదినం. ప్రభాకర్ ఉత్తరం వ్రాశాడు వివరంగా.

"నా వయస్సు ఇరవై అయిదు. ఐ.ఓ.బిలో వర్క్ చేస్తున్నాను. పెయింటింగ్, చెస్ ఆడటం ఇష్టాలు. మీ గురించి పూర్తిగా తెల్సు. మీ అమ్మగారి గురించి, మిలటరీలో మా నాన్నగారి స్నేహితుడయిన మీనాన్నగారి గురించి, మీ అమ్మగారి అనారోగ్యం గురించి, మీ నాన్నగారి మరణం గురించి...అన్నీ...

ముఖ్యంగా మీ సింప్లిసిటీ గురించి, రెప్పవాల్చకుండా చూడాలనిపించే మీ అందంగురించి తెల్సు. నాకోసమే మీరు పుట్టారనుకుంటున్నాను. ఆదివారం సాయంత్రం గాంధీ పార్కుకి రండి. నేను మిమ్మల్ని చాలా సార్లు చూశాను. నేనే పరిచయం చేసుకుంటాను. మనసు విప్పి స్నేహితుల్లా మాట్లాడుకుందాం. మీరు ఒంటరిగా రానవసరంలేదు. మీ స్నేహితురాలినెవరినయినా వెంటపెట్టుకు రావచ్చు. నేనేం అసభ్యంగా ప్రవర్తించను. సిగరెట్లు త్రాగుతాను. రెండుసార్లు బీరుకూడా త్రాగాను. మీరు బాగా ఆలోచించుకోండి. నన్నే వివాహం చేసుకోమని బలవంతపెట్టను. మీ అభిప్రాయానికి గౌరవం ఇస్తాను. రండి.

నా అభిప్రాయాన్ని సరిగా వ్యక్తపరచగలిగానో లేదో.

మీరు మరెవరినయినా ఇష్టపడితే రానక్కర్లేదు. ఎదురు చూస్తూ ఉంటాను" అని వ్రాశాడు.

ఈ వెలుతురు నల్లగా మారేలోపు ఎన్నిసార్లు చదివానవీ... పది సంవత్సరాలు గడిచినా అప్పచెప్పగలనేమో.

ఎంత సిన్సియర్‌గా వ్రాశాడు.

వాళ్ళనాన్నగారు మా నాన్న స్నేహితుడా?

ఆఫీసులో టైపు చేసిన మాటర్‌లో తప్పులున్నాయన్నాడు మేనేజరు. లీవు పడేశాను వాడి మొహాన. వీడెవడూ? నా ఆనందాన్ని,అనుభూతిని భంగపరచటానికి.

నిన్న రాసిన ఓ మూడక్షరాల పదం కొట్టేద్దామని ఉంది. కాని నిన్న.. నిన్నే...

## 25 శుక్రవారం జనవరి

పండ్లు తోముకునేది టూత్ పౌడర్‌తో కదా! ఫేస్ పౌడర్‌తో కాదనుకుంటానే. కాటుక కళ్ళకేనా నుదుట పెట్టుకోకూడదా ఏం? రెండ్రోజులుగా పరధ్యానంగా ఉన్నానట!అయినా ముఖం కళగా ఉందట అమ్మ అంది.

## 27 ఆదివారం జనవరి

పదమూడు సంవత్సరాలుగా నేను అనుభవించిన ఒంటరితనాన్ని, వెలితినీ జయించినఅందమైన సాయంత్రం. ఒంటరిగానే వెళ్ళాను.

ప్రభాకర్ కలిశాడు. తనే పలకరించాడు.

పొడవుగా, కొంచెం సన్నగా, దృఢంగా ఎంత బావున్నాడనీ. లుక్స్‌గుడ్. అతను ప్రభాకర్ కాదంటే నా కళ్ళకి నచ్చకపోవచ్చుగాక. అది వేరే విషయం.

ఏ అక్షరాల కూర్పుతో నా ఈ ఆనందాన్ని రాసుకో గలను. వస్తూవస్తూ తాగిన లిమ్కా బావుంది. బాయ్ ఫ్రెండ్‌తో తాగిన మొదటి లిమ్కా



"చీవాట్లు పెట్టటానికి వచ్చాను నేను" కోసం నటించటానికి ఎంత కష్టపడ్డాను.

"అబద్ధాలు చెప్పటం అందరికీ చేతకాదు. చీవాట్లు పెట్టటానికి ప్రత్యేకంగా అలంకరించుకుని సిటీ బస్సు ట్రయికయినా మూడు వైళ్ళ దూరం నడిచి రానక్కర్లేదు." నవ్వాడు. ఇక నేనేం మాట్లాడను.

పది నిమిషాల్లో నా మొహమాటాన్ని, బిడియాన్ని పోగొట్టాడు. ఎంత స్నేహితంగా మాట్లాడాడు. నెమ్మదిగా నీరసంగా తిరిగిన ఈ కాలచక్రం ఎంత వేగంగా హడావిడిగా పరిగెత్తింది.

నాలుగు గంటలు మాట్లాడుకున్నాం. బాగా ఆలోచించి నా ఇష్టాన్ని చెప్పమన్నాడు. రాయాలని కూర్చుంటే ఏదీ లిపిలోకి మారదే. ఏ అక్షరాల కూర్పుతో నా ఈ ఆనందాన్ని రాసుకోగలను. వస్తూ వస్తూ తాగిన లిమ్కా బావుంది. బాయ్ ఫ్రెండ్‌తో తాగిన మొదటి లిమ్కా.

## 31 గురువారం జనవరి

నేనెంతో ఉత్సాహంగా ముద్దొస్తున్నానట. మాధవి అంది.

ప్రభాకర్ పరిచయమవటం ఎడారివానికి ఒయాసిస్ దొరకడంలాంటిది.

## 4 సోమవారం ఫిబ్రవరి

ఒంటరి ఆడపిల్లని చూస్తే ప్రతి ఒక్కరికీ చులకనేనా. ఏ ఒక్కరికీ సానుభూతి లేదా?

"ఉంచుకుంటానని" ఎంత గొప్పగా చెప్పాడు ఆ ఎదురింటి ముసలాడు. నా కన్నా పెద్దకూతురు ఉన్న విషయం మరిచిపోయాడా?

వాడు కూసిన ఆ కూత నా మనసునెలా చిత్రవధ పెట్టింది. ఎలా తెల్సుస్తుంది ఆ కుక్కా నక్కా, పందీ, దుంపా, ఎలకా, గాడిదకి!

## 6 బుధవారం ఫిబ్రవరి

ఈ బుధవారం నేను వ్రాసాను ఉత్తరం బ్యాంక్ అడ్రస్‌కి.

ఒకే వాక్యం నా హృదయపుఅట్టడుగుపొరల్లోకి ఇప్పుడిప్పుడే ఇంకి పోతున్న ఆ మధుర భావాన్ని.

*HOW DELICIOUSLY YOU HAVE SHOWN THE SEED OF LOVE IN MY FALLOW HEART*
*SULOCHANA*

(ఎంత మధురంగా నా బీడువారిన హృదయంలో ప్రేమ బీజాన్ని నాటావు ప్రభాకర్).

## 10 ఆదివారం ఫిబ్రవరి

స్నేహితురాలి ఇంటికని అమ్మతో చెప్పి త్రైబరీకి వెళ్ళాను. ప్రభు ఆదివారాలు అక్కడ ఉంటానని చెప్పాడు. నన్ను చూడగానే అతని కళ్ళల్లో ఎంత మెరుపు.

తన ఇంటికి తీసుకు వెళతానన్నాడు.

"మీ అమ్మ కోప్పడుతుంది" అన్నాను. "అహా మా త్వరంగా"

అభ్యంతరం పెట్టేకొద్దీ తీసికెళ్ళాడు. మొదటి సారిగా బైక్ ఎక్కాను.

ఆ సాయంత్రపు పల్లని గాల్లో అతనలా వేగంగా బైక్ నడుపుతుంటే అతని నడుం చుట్టూ చేయివేయకుండా ఎలా కూర్చోవటం.

ఇంట్లోకి వెళ్ళటానికి భయపడుతుంటే అనసూయమ్మగారు ఉరఫ్ అత్తయ్యగారు ఆహ్వానం పలు. మామయ్యగార్ని ఎక్కడో చూశాననిపించింది. నా విషయం పెద్దవాళ్ళిద్దరికీ తెలుసుట. మా వివాహం వారికి సమ్మతమేనట. నేను భ్రమపడ్తున్నానేమో అనే అనుమానం నన్నింకా వీడలేదు.

అత్తయ్య ఎంత ఆప్యాయంగా మాట్లాడింది. నా బాధని వాళ్ళెంతగా పంచుకున్నారు. ఈ ఆప్యాయతకేగా నేను ముఖం వాచి ఉంది.

నన్ను సెలక్ట్ చేసింది మామయ్యగారేనట. ప్రభాకర్‌కి ఉద్యోగం వచ్చాక ఇక్కడికి వచ్చారట ఆర్నెల్ల క్రితం. అప్పుడే తెలిసిందట మేం ఇక్కడ ఉంటున్నట్లు. పలకరించి పోవటానికి మా ఇంటికి కూడా వచ్చాడట. అప్పుడే చూసిన జ్ఞాపకం నాకు. మనసెంత తేలిక పడింది.

ఏ బాధనన్నేం చేయలేదు. ప్రభాకర్ నాతోడు ఉన్నంతవరకూ. అవునూ ప్రభాకర్ పంటి పొడుగ్గా.. ప్రభు.

అక్కడే ముఖం కడుక్కుని కాఫీ త్రాగారు.

వీలున్నప్పుడల్లా రమ్మని అత్తయ్య మరీమరీ చెప్పింది.

ప్రభూ వీధి చివరవరకూ దింపి వెళ్ళాడు. ఎదురు చూస్తున్న అమ్మకు అబద్ధం చెప్పాను. నాలుగు రోజుల్లో మామయ్యగారే వస్తారుగా అన్ని వివరాలు చెప్పటానికి.

ఎప్పుడేలా వస్తుంది నా ఒడిలో సేదతీర్చుకునే ప్రభూ కళ్ళల్లోకి చూస్తూ ఉండిపోవాలన్న ఆలోచనలు తప్ప.

## 14 గురువారం ఫిబ్రవరి


తలంటు పోసుకుని తయారుగా ఉన్నాను. అమ్మకెలా చెప్పటం.

మామయ్య, అత్తయ్య, ప్రభూ ముగ్గురూ వచ్చారు.

మొదట ఖంగారుపడ్డ పూర్తిగా విన్నాక అమ్మ ఎంత సంతోషపడ్డదని.. చిన్నగా గుండెపోటు వచ్చి మమ్మల్ని ఖంగారు పెట్టేంత.

సింపుల్‌గా రిజిస్టరు వివాహం చెయ్యటానికి నిర్ణయించి వెళ్ళారు భోజనాల తర్వాత. తమకి ఎక్కువగా బంధువులులేరట స్నేహితులు తప్ప.

శాస్త్రవేత్తా! ది గ్రేట్



తన జీవితం యావత్తూ రిసర్చికే ధార పోస్తానన్నాడో శాస్త్రవేత్త. అందువల్ల ఏమి కనుగొనగల్గారో సెలవిస్తారా అని అడిగాడో పెద్ద మనిషి.
మనిషి జీవించడానికి ఆహార పానీయాదులు ఎంతయినా అవసరమని కనుగొనగల్గానన్నాడా శాస్త్రవేత్త.

"వచ్చిన వారెవరూ" అంటూ ఆరా తియ్యను వచ్చిన వారికి అమ్మ ప్రభు గురించి మామయ్య గురించి ఆనందంగా చెబుతూనే ఉంది ప్రొద్దు పోయేవరకు. మాకింత ఆనందాన్ని పంచిన నిన్ను నా హృదయంలో అపురూపంగా చూసుకుంటాను ప్రభూ—

## 18 సోమవారం ఫిబ్రవరి

ఎన్నెంతగా ఎదురు చూశాను. ప్రభూ వస్తేనా ఈరోజు బ్యాంకికి వెళ్లాను. నన్ను చూస్తూనే దగ్గరగా వచ్చాడు నవ్వుతూ.

"మీ కోసం రాలేదు ఎకౌంట్ ఓపెన్ చేద్దామని వచ్చాను" కోపం తెచ్చిపెట్టుకుని అన్నాను.

"నీకో విషయం చెప్పనా? ఓ అందమైన అమ్మాయి ఆలస్యంగా ఇంటికి వస్తే తల్లి అడిగిందట—ఆలస్యం ఎందుకైందీ అని. దానికా అమ్మాయి దారిలో నావెంట ఓ రోమియో పడ్డాడు అని అందట"

"రోమియో వెంటపడితే ఆలస్యం ఎందుకవుతుంది" ఆశ్చర్యంగా అడిగాను. "సరిగ్గా ఇదే అడిగిందట తల్లి. అందుకా అమ్మాయి 'నన్నేం చెయ్యమన్నావు అతను చిన్నగా నడిచాడు అందిట' తలవంచుకుని నవ్వాను.


ప్రభూ నిన్ను విడిచి నే జీవించగలనా?

## 25 సోమవారం ఫిబ్రవరి

ప్రభూ ఉత్తరం వ్రాశాడు.

**I AM NOT ABLE TO DO ANY THING BECAUSE MY EVERY THING IS WITH YOU-PRABHAKAR.**

ఇద్దరం ఒకే నావలో ప్రయాణం చేస్తున్నాం అబ్బాయ్.




ప్రతీ గురువారం, ఆదివారం కలుసుకోవాలని ప్రభూ నేనూ ఒప్పందం చేసుకున్నాం. ప్రభూ వ్రాసిన ఉత్తరాలన్నీ వెదికితీసి నిద్రవచ్చేంతవరకు మళ్ళీమళ్ళీ చదువుకున్నాను.



## 28 గురువారం ఫిబ్రవరి

మామయ్య, నేను, ప్రభూ కలసి రిజిష్టరు ఆఫీసుకెళ్లాం. వివాహానికి అప్లికేషన్ పెట్టాం. నెల రోజులు గడిచాక రమ్మన్నారు.

మామయ్య పంచాంగాలు, కాలండర్లు, జాతకాలు గ్రహాలు త్రిప్పి మార్చి రెండవ తేదీనే వివాహపు రోజుగా నిర్ణయించారు.

సరిగ్గా నెల. ముప్పైరోజులు. డెబ్బైరెండు పదుల గంటలు.

## 3 ఆదివారం మార్చి

అమ్మ ఆరోగ్యం పుంజుకుంది. షి నీడెడ్ నో మెడిసిన్స్: ఈ ఆనందం చాలు జీవించి ఉండాలన్న కోర్కెకి జీవం పోసేందుకు.

బియాస్ సుపీరియర్ టు సోమెని గర్ల్స్.

## 4 సోమవారం మార్చి

ప్రతి గురువారం, ఆదివారం కలుసుకోవాలని ప్రభూ నేను ఒప్పందం చేసుకున్నాం. ప్రభూ వ్రాసిన ఉత్తరాలన్నీ వెదికి తీసి నిద్ర వచ్చేంతవరకు మళ్ళీమళ్ళీ చదువుకున్నాను.

## 6 గురువారం మార్చి

శెలవు పెట్టి అత్తయ్య దగ్గరకి వెళ్లాను. ప్రభు బ్యాంక్‌కి వెళ్లాడు. మామయ్యగారు కూడా లేరు. 'ప్రభూతో గడపటాన్నే ఇష్టపడతావనుకున్నాను నన్నూ మాడాలనిపించిందా" అత్తయ్య సంతోషపడ్తూ అంది.

నవ్వాను నేను. నాకోసం కొబ్బరిలౌజు చేసింది.

సాయంత్రం ప్రభూ వచ్చేవరకూ మాట్లాడుకున్నాం. మామయ్య అత్తయ్యది ప్రేమ వివాహమట. అందుకే బంధువులెవరూ రారట. అత్తయ్య చెప్పింది.

అత్తయ్య ఎంత సమర్థురాలు కాకుంటే ప్రభూ వ్యక్తిత్వాన్ని ఇంత గొప్పగా తీర్చిదిద్దగలదు?

అందరు తల్లులూ ఇంత ఉన్నతంగా ఉంటే ఈ సజీవ దహనాలు, ఆత్మహత్యలు, కట్నాలు ఉండేవా ఇంకా మన మధ్య.

ప్రభూ గదంతా చూశాను. పొందికగా ఉంది.

ప్రభు వచ్చాక అడిగాను "బైకు కొని సంవత్సరం దాటిందిగా ఇంకా ఇంట్లో ఆ 'ఎల్''బోర్డు ఎందుకు" అని.

అత్తయ్య అటుపోగానే "రేపు మన బెడ్డుకి తగిలించుకోవచ్చని" అన్నాడు.

నా వంచిన తలఎత్తితే ఎర్రని నా చెక్కిళ్ళు అతనికి కనబడవూ?

"మా అమ్మని కాకాపడుతున్నావెందుకు" బైక్ మీద దిగవిడుస్తూ అడిగాడు. "నీకోసమే" లోపలికి పరిగెత్తుతూ అన్నాను.

## 10 ఆదివారం మార్చి

అమ్మా, నేను వెళ్లాం. పెద్దవాళ్లిద్దరూ మాట్లాడుకుంటుంటే నేను ప్రభూ గదిలో దూరాను. నా మనసంతా హాయిగా పతంగంలా ఎగురుతోంది.

చెస్ ఆడాం ఇద్దరం. నన్ను గెలిపించాలని తను ఎంత అజాగ్రత్తగా ఆడినప్పటికీ నేనేఓడిపోయాను.

"మీదే పైచేయి". అన్నాను.

"ఎక్కడైనా నేను పైనే"

సమాధానం చెప్పటానికి తలెత్తాను. ప్రభు నవ్వుతూ నా కళ్లల్లోకి చూస్తున్నాడు. అప్పుడు అర్థమైంది పూర్తిగా అతనన్న మాట.

అహా.. ఈ అబ్బాయికి మాటలు కూడా వచ్చునే.

## 14 గురువారం మార్చి

సోమవారం నా పుట్టినరోజని చెప్పాను.

“చాలా బావుంది”
“ఇంత బోరు సినిమానా”
“ఊహూ నీతో కల్సిచూడటం”
ఆ చిన్న వాక్యం నన్నెంత సంతోషపెట్టిందీ అంటే అతని చేతిని గట్టిగా పట్టుకునేంత.....



“పుట్టిన రోజు గెటప్‌లోనే సులోచనాదేవి గార్ని చూడొచ్చన్నమాట”. “అహ ఆశ” నవ్వాను స్వచ్ఛంగా.

“ఆ రోజేం పనులు పెట్టుకోకు సినిమాకు వెళదాం” అన్నాడు.

## 17 ఆదివారం మార్చి

లైట్ డిజైను ఉన్న తెల్లటి ఆర్గండీ చీర ప్రజంటు చేశాడు పుట్టినరోజుకి అడ్వాన్స్‌గా. ఎంత బావుందనీ.

అతని చెంపని చుంబించాలన్న కోరికని ఎంతగా కంట్రోలు చేసుకున్నాను.

రేపు నేనిది కట్టుకోవాలట. తను చెప్పాలా?

“ఇలాంటి పెద్ద డిజైను చీరలు కట్టుకుని నన్ను భయపెట్టవద్దు” అన్నాడు.

చిన్న డిజైను ఇష్టమన్నమాట. ఈ చీర ప్రభు ముందెప్పుడూ కట్టుకోను. ఈ వాక్యమేమిటి కొంచెం మార్పు అర్థాన్ని ఇస్తుంది. అయినా ఫర్లేదులే. ప్రభూ ఇంకా నీకేవేం ఇష్టం చెప్పవూ?

## 18 సోమవారం మార్చి

ఎప్పటిలా నేనెందుకు పుట్టాను అని బాధ పడలేదు.

ప్రభూ మెప్పు పొందేలా ఎలా అలంకరించుకోవాలా అని ఆలోచించాను—నడిచే వెళ్లాం ముందు హోటల్‌కి, తర్వాత సినిమాకి. అందరూ మా వైపు చూస్తుంటే ఎంత గర్వంగా ఉంది. పూలు కొనిచ్చాడు.

“ఇవన్నీ పెళ్లయ్యాక చెయ్యాల్సిన పనులు” జడలో పెట్టుకుంటూ అన్నాను.

“కానేకాదు. అవివేరుగా ఉన్నాయి. మరో రెండు వారాలు ఆగు చెప్తాను” నా ముఖం కనబడకుండా తలవంచుకున్నాను.

వీరబోరు సినిమా. మూలగా కూర్చున్నాం. ప్రభూ సినిమా చూస్తేనా. నావైపే చూస్తూ కూర్చున్నాడు.

“సినిమా చూడండి” చిన్నగా చెప్పాను. కాని అతనలా ఆరాధనగా నన్ను గమనించటమే ఎక్కువ ఆనందాన్నిస్తుంది.

బుద్ధిగా తెరవైపు చూస్తూ 'కూర్చున్నాడు.

కోపం వచ్చింది “ఏం బావుందనీ అటే చూస్తున్నావు?”

నవ్వాడు నావైపు చూసి. భలే సిగ్గేసింది.

“సినిమా బావుందా?” బయటికి నడుస్తూ అడిగాను.

“చాలా బావుంది”. “ఇంతబోరుసినిమానా”

“ఊహు నీతోకల్సి చూడటం”

ఆ చిన్న వాక్యం నన్నెంత సంతోషపెట్టిందీ అంటే అతని చేతిని గట్టిగా పట్టుకునేంత.

## 22 శుక్రవారం మార్చి

ఉగాది. నిన్న ప్రభూ కలవలేదు.

లెటరు రాశాను. స్కెచ్ పెన్నుతో మూసి ఉన్న పెదాల బొమ్మవేసి కిందగా రాశాను. “ఓన్లీ యువర్ డ్రీమ్స్ డార్లింగ్”'

## 24 ఆదివారం మార్చి

నిన్ననే ఆఫీసుకి శెలవు పెట్టాను.

అమ్మా, నేను ఇల్లు శుభ్రం చేశాం. సున్నం వేయించాం.

నలుగురయిదుగురు బంధువులు (?) వచ్చారు. ఇన్నాళ్లు మేమెవరమో వారికి తెలీదు. ప్రభూ పనుల వత్తిడిలో ఉన్నాడు కల్సుకోను వీలుపడలేదు.

ప్రభూని చూడాలి ఎలా?

## 29 శుక్రవారం మార్చి

ప్రభూని చూడకుండా రెండురోజులు కాదు కదా. రెండు క్షణాలు కూడా జీవించలేను.

అత్తయ్య ఇంటికి వెళ్లాను.

అత్తయ్య హడావిడిగా ఉంది. ఎవరో కొద్ది మంది గెస్టులు కూడా ఉన్నారు ఇంట్లో. అత్తయ్య నన్ను పరిచయం గావించగానే “అప్పుడే పెళ్ళి కళ వచ్చిందే” సిగ్గు మొత్తం 'అప్పుడే ఖర్చు చేసుకోకు మీ ఆయన కోసం దాచుకో' అంటూ చమత్కారాలు ప్రారంభించారు.

ప్రభూ రావటంతోనే అతని గదిలోకి వెళ్లాం. ముఖ్యమైన స్నేహితుల్ని ఆహ్వానించను వెళ్లాడట.

“ఏమిటి ఈవేళ అప్సరసలా వెలిగిపోతున్నావు” పరీక్షగా చూస్తూ అన్నాడు.


“ఈ ఋషి కోసమే” ప్రభూ నిజంగాఋషే!

తనకన్నా చిన్నదాన్ని ఆడపిల్లని నాకే ఇన్ని చిలిపి ఆలోచనలు వస్తుంటే.

అతనివైపే చూశాను. నాకంటే భాష అర్థం కాకపోవటమేమిటి.

“అలా చూడకు నిన్నేమైనా చేయాలనిపిస్తుంది”

“ఏం చెయ్యాలనిపిస్తుందిట?” నెమ్మదిగా గొణిగాను.



''ఇలా రా చెప్తాను'' ఓ భార్య భర్త ఇంటికి వచ్చినప్పటి నుండి నీళ్ళు తోడేటప్పుడు, టవలం దించేటప్పుడు, భోజనానికి పిలిచేటప్పుడు, భోజనం చేసేటప్పుడు మరో పదిమార్లు అతని కళ్ళల్లోకి చూస్తూ ''త్వరగా కానివ్వండి నిద్దరొస్తుంది, త్వరగా కానివ్వండి'' అందిట అదే నీ చూపుకి అర్థం.

విసురుగా బయటకు రాబోతున్న నన్ను జబ్బ పట్టుకుని దగ్గరకు లాగాడు.

''మొరటువాడివి బాబూ'' అన్నాను.

అదేం పట్టించుకోకుండా మళ్లీ తనే అన్నాడు. హి ఈజ్ బాడ్‌లీ ఇన్ నీడాఫ్......''

క్రింది పెదవిని నోట్లోకి లాక్కుని తన నాలుకతో అమృతాన్ని పూశాడు. ఎంత మధురమైన అనుభూతి. శరీరమంతా విద్యుత్ ప్రవహించినట్లుగా నేను పూర్తిగా అతనిలోకి పోతున్నట్లుగా ఇంకా ఎలాగో...

వెన్నెల్లో ఆడపిల్ల నవల్లో ఓ వాక్యం గుర్తొచ్చింది.

ఎ డెలిసియస్ ఈజ్ ది విన్నింగ్ ఆఫ్ ఎక్స్ ఎట్ ది టాప్ బిగినింగ్.

## 31 ఆదివారం మార్చి

పుట్టినప్పటి నుంచి అనుభవించాల్సిన ఆనందాన్ని, సంతోషాన్ని, జీవితపు మాధుర్యాన్ని కొద్ది రోజుల్లోనే అనుభవించాను.

సరిగ్గా ఒక జీవిత కాలపు విషాదాన్ని జీర్ణించుకున్న తర్వాత. ప్రభూ నాతోడుగా ఉన్నంత వరకూ తిరిగి ఆ ఒంటరితనం, వ్యధ నన్ను తాకలేవు.

ప్రభూ లాంటి స్నేహితుడు నా జీవితపు ఆరంభం నుండి ఉండి ఉన్నా నేను ఆకలిని జయించ గలిగేదాన్నేమో.

నాకెంతో తృప్తిని పెంచాడు. ప్రతిఫలంగా నేనేమివ్వను? నన్ను నేను అర్పించుకోవటం తప్ప.

ప్రభూ. నిన్ను నా గుండెకి దగ్గరగా లాక్కుని

**ప్రభూ నిన్ను నా గుండెకి దగ్గరగా లాక్కుని చనువుగా నీ జుట్టు చెరిపి నీ నుదిటిని చుంబించాలని ఉంది. అంతటి చనువు నాకెప్పుడు ప్రసాదిస్తావు ప్రభూ.**



చనువుగా నీ జుట్టు చెరిపి నీ నుదిటిని చుంబించాలని ఉంది. అంతటి చనువు నాకెప్పుడు ప్రసాదిస్తావు ప్రభూ. రెండ్రోజులు తర్వాతనా? మిత్రమా.

## 1 ఏప్రియల్ సోమవారం

విధి ఎంత క్రూరమైనది ప్రభూ

వాహనం రూపంలో వచ్చి తన వికృత పాదాల్తో నిర్దయగా, నిర్దాక్షిణ్యంగా నిన్ను నాకు దూరం చేసింది.

ఈ భూమిమీద నాకు తోడుగా నీవున్నావన్న ఆనందంలో తేలిపోతున్నాను. తన కఠినత్వపు కబంధ హస్తాలలో నన్ను తిరిగి ముంచిది. నా కళ్ల వెంట కన్నీటి బొట్టు జారదే?

నీవు లేవన్న ఆలోచననే జీర్ణించుకోలేను. నడిరోడ్డులో రక్తపు మడుగు మధ్య నిన్ను చూసినప్పటికి.

జీవించేందుకు బాధపడరాదు. బాధపడుతూ నేను జీవించలేను.

ఈ ఆనంద భాష్పాల్ని నేను విషాదానికి చిహ్నంగా ఎందుకు జారవిడవాలి?

ఏ మృత్యువు విడదీయలేని ఆలోకానికే ఇద్దరం వెళదాం. నువ్వు కొంచెం ముందు వెళ్లావు. వివాహపు ఏర్పాట్లు చేయటా , పూలదండతో నన్ను ఆహ్వానించటా అంతేగా జరిగింది.

ఇక్కడ న ్న విడదీయగల్గిన మృత్యువు సయితం  డే ఓడిపోతుందిగా?

వస్తున్నాను. శరవేగంతో వస్తున్నాను. నీ కౌగిలి కోసం పరిగెత్తుకు వస్తున్నాను. కన్నీళ్ళతో కాదు సంతోషంతో!!

ఎలాంటి బాధకి భయపడక్కరలేని ఆ స్వర్గంతోనే కలిసి జీవించబోతున్నామనే సంతోషంతో

మరో శుభవార్త. నీకు ఈ పాటికి తెల్సే ఉంటుంది. ఆ రక్తపు మడుగులో లారీ క్రిందగా నజ్జు నజ్జు అయివున్న నీ శరీరాన్ని చూసిన కొద్దినిమిషాల్లోనే గుండెపోటుతో నీ అత్తయ్య అక్కడికి వచ్చింది. మన వివాహానికి పెద్దగా.

ఉదయం కదా ముహూర్తం. ముహూర్తపు క్షణానికి వీలైనంత ముందుగా వస్తాను. ఈ ఉదయం కొరకు ఎదురు చూస్తుందు.

**ఈ జన్మకిది చాలు ప్రభూ**

**నిన్ను వదులుకోలేని,**

నీ

సులోచన.

